News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :320 | ఖమ్మం | శుక్రవారం జనవరి 3, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పరిమితులు లేకుండా
# రైతుభరోసా

- భూమి సాగులో ఉంటే.. ఎన్ని ఎకరాలకైనా వర్తింపు
- గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ
- మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులు
- 14 నుంచి ఆర్థిక సాయం పంపిణీ
- 68 లక్షల మంది లబ్ధి పొందే అవకాశం



సంక్రాంతి నుంచి అమలు చేయనున్న రైతుభరోసా పథకాన్ని పంటలు సాగుచేసే రైతులందరికీ వర్తింపజేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఎన్ని ఎకరాలకైనా ఇవ్వాలని, ఎవరికీ భూపరిమితి పెట్టకూడదని, ఆదాయపన్ను చెల్లించేవారికీ ఆర్థికసాయం అందించాలని అభిప్రాయపడింది. యాసంగిలో 80 లక్షల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. గత వానాకాలంలో పత్తి వేసిన 40 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 1.20 కోట్ల ఎకరాలకు పథకం అమలు చేయాలని సూచించింది. పథకం కోసం గ్రామసభల్లో రైతుల నుంచి దరఖాస్తులను తీసుకోవాలని కోరింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించేందుకు అనుమతించింది. వ్యవసాయేతర భూములను పథకం నుంచి మినహాయించాలంది. రైతుభరోసాపై గురువారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అధ్యక్షతన నిర్వహించిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ఈ మేరకు సూత్రప్రాయ నిర్ణయాలు తీసుకున్నారు. ఉపసంఘం సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబులతో పాటు రోడ్లు, భవనాలశాఖ

వివరాలు 2లో..



## మల్లారెడ్డి కాలేజీలో
# వీడియోల లొల్లి

### సీఎంఆర్ కండ్లకోయ క్యాంపస్‌లో అర్ధ రాత్రి నుంచి హై టెన్షన్

- వెంటిలేటర్ నుంచి సెల్ ఫోన్లలో తీశారంటున్న విద్యార్థినులు
- క్యాంపస్ వద్ద నిరసనలు.. గేటు దూకి లోనికి వెళ్లిన విద్యార్థి సంఘాలు

**కాలేజీకి వచ్చిన విద్యార్థినుల తల్లిదండ్రులు**

- పోలీసుల అదుపులో ఐదుగురు.. 12 మొబైల్ ఫోన్లు సీజ్
- ఎలాంటి ఫిర్యాదు చేయని కాలేజీ యాజమాన్యం
- రంగంలోకి దిగిన ఫింగర్ ప్రింట్స్ ఎక్స్‌పర్ట్స్
- విచారణ చేస్తున్న మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి



వివరాలు 2లో..

### హాస్టల్ బాత్‌రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోల కేసు..
### పోలీసుల అదుపులో హాస్టల్ వార్డెన్




మేడ్చల్‌లోని కండ్లకోయ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరణ ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. బాత్ రూమ్‌లో ఫోన్ పెట్టి తమ ప్రైవేట్ వీడియోలు రికార్డ్ చేశారంటూ విద్యార్థినులు రోడ్డెక్కడంతో ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసు విచారణలో పోలీసులు దర్యాప్తు స్పీడప్ చేశారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి
# పులే జయంతి

- ప్రభుత్వ ఉత్తర్వులు
- ఆమె ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



మహాత్మా జ్యోతిబా ఫులే సతీ మణి, బాలికా విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రీబా యి ఫులే జయంతిని మహి ళా ఉపాధ్యాయ దినోత్సవం గా

వివరాలు 2లో..

## 123 ఏళ్ల చరిత్రలో 2024లోనే ఇండియాలో తీవ్రమైన ఎండలు



1901 నుండి ఇండియాలో 2024లోనే అధికంగా ఎండలు చవిచూసిందని వెల్లడించింది ఐఎండీ. 123 ఏళ్లలో ఎప్పుడు లేనంతగా గత ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది ఐఎండీ. 2016 లో నమోదైన ఉష్ణోగ్రతలను బ్రేక్ చేస్తూ 2024లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు బుధవారం ( జనవరి 1, 2025 ) రిలీజ్ చేసిన రిపోర్ట్ లో వెల్లడించింది వాతావరణ శాఖ. దేశవ్యాప్తంగా భూ ఉపరితల ఉష్ణోగ్రత సగటు 0.65 మేర

వివరాలు 2లో..

## ఫార్ములా ఈ కేసు..
# వెయిట్ అండ్ సీ ఫార్ములా

### హైకోర్టు వైపు కేసు నిందితుల చూపు




- ఈడీ విచారణకు హాజరు కాని బీఎల్ఎన్ రెడ్డి
- తానూ రాలేనంటూ ఈడీకి అరవింద్ లేఖ
- 7న మాజీ మంత్రి కేటీఆర్ నూ రమ్మన ఈడీ ఆఫీసర్లు
- కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను రిజర్వ్ లో పెట్టిన హైకోర్టు
- సానుకూలంగా తీర్పు వస్తుందని భావించే ఏ2, ఏ3 ఈడీ విచారణకు వెళ్లడం లేదా..?
- ఆసక్తికరంగా మారిన నిందితుల లేఖలు

హైదరాబాద్: ఫార్ములా ఈ కేసులో ఈడీ విచారణ ఎదుర్కోవాల్సిన ఇద్దరు అధికారులు తాము రాలేమంటే లేఖలు రాయడం ఆసక్తికరంగా మారింది. తమకు సమయం కావాలని పేర్కొంటూ ఈడీకి మెయిల్ పంపడం చర్చనీయాంశమైంది. ఇవాళ విచారణకు వెళ్లాల్సిన హెచ్ఎండీఏ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి తాను రాలేనని, సమయం కావాలని లేఖ రాశారు. (శుక్రవారం) విచారణకు వెళ్లాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి, అప్పటి హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ కూడా ఇవాళ (గురువారం) మధ్యాహ్నం ఈడీకి లేఖ పంపారు. తాను విచారణకు రాలేనని సమయం ఇవ్వాలని కోరారు. వీరిద్దరి లేఖలకు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఇదే కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్ ఈ నెల 7న ఈడీ విచారణ ఎదుర్కోవాల్సి ఉంది. ఆయన విచారణకు హాజరవుతారా..? లేదా..? అన్నది తేలాల్సి ఉంది. మాజీ మంత్రి కేటీఆర్ తనపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేయాలని కోరుతూ

వివరాలు 2లో..

# అందుకే ఇంటర్‌తో ఆపేశాను

## విజయవాడ బుక్ ఫెస్టివెల్‌లో పవన్ కల్యాణ్


- కోరుకున్న చదువు పుస్తకాల్లో లేక చదువు ఆపేశానన్న పవన్ కల్యాణ్
- రవీంద్రనాథ్ ఠాగూర్ బాటలో ముందుకు సాగానన్న డిప్యూటీ సీఎం
- కోటి రూపాయలైనా ఇస్తా... పుస్తకం ఇవ్వాలంటే మాత్రం ఆలోచిస్తానని వ్యాఖ్య



నేను కోరుకున్న చదువు పుస్తకాల్లో కానీ... క్లాస్‌రూంలో కానీ లేదని, అందుకే ఇంటర్‌తో చదువు ఆపేశానని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ బుక్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు సాహిత్య వేదికపై ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పుస్తకాలు ఉంటే ఇక ఉపాధ్యాయుల అవసరం కూడా ఉండదనిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఇంటర్‌తోనే చదువు ఆపేశానని...

వివరాలు 2లో..

## భూ సమస్యలపై 1.8 లక్షల
# అర్జీలు వచ్చాయి



- వైసీపీ పాపాల వల్ల భూ సమస్యలు ఉత్పన్నమయ్యాయన్న అనగాని
- 13 వేల ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించామని వెల్లడి
- రెవెన్యూ సదస్సులకు 6 లక్షల మంది హాజరయ్యారన్న మంత్రి

వివరాలు 2లో..

## బీఆర్ఎస్‌రాష్ట్ర ఖజానా
# ఖాళీ చేసింది

- లోకల్‌బాడీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- సంక్రాంతికి రైతు భరోసా
- కేబినెట్‌సబ్‌కమిటీలో నిర్ణయం తీసుకుంటాం
- కోహెడలో కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

వివరాలు 2లో..



# బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు..
## ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

- అసభ్యకరమైన పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా.. అంటూ సీరియస్
- ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చిచెప్పిన జడ్జి
- సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంపై అనంతపురంలో బోరుగడ్డపై కేసు

వివరాలు 2లో..






## అనకాపల్లి టూ ఆనందపురం
# నేషనల్ హైవేకు వెయ్యి కోట్లు

ఏపీకి కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ ప్రజలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న పలు జాతీయ రహదారుల విస్తరణకు ఇటీవలే కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అనకాపల్లి – ఆనందపురం NH 16 కారిడార్ ను NH-516Cలో షీలానగర్

వివరాలు 2లో..

# మల్లారెడ్డి కాలేజీలో వీడియోల లొల్లి

- మొదటి పేజి తరువాయి

**హాస్టల్ బాత్‌రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోల కేసు.. పోలీసుల అదుపులో హాస్టల్ వార్డెన్**

ఇందులో భాగంగానే బుధవారం (జనవరి 1) కుకింగ్ డిపార్ట్మెంట్‌లోని 5గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. తాజాగా ఇవాళ (జనవరి 2, గురువారం) మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సీఎంఆర్ హాస్టల్ మెస్ ఇన్చార్జి సెల్వం, హాస్టల్ వార్డెన్ ప్రీతి రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారిద్దరిని విచారిస్తున్నారు. బాత్ రూమ్ లో వీడియోలు తీస్తున్నారంటూ కంప్లైంట్ చేసిన వార్డెన్ ప్రీతి రెడ్డి పట్టించుకోకుండా.. ఇంకా పై నుండి తమనే దూషించిందని స్టూడెంట్స్ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు వార్డెన్ ప్రీతిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. సీఎంఆర్ కాలేజీ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ మేరకు సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. సీఎంఆర్ కాలేజ్ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సీపీని ఆదేశించింది.

:తెలంగాణలోని మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ ఐటీ మహిళా హాస్టల్‌లో బాత్రూంలోని దృశ్యాలను చిత్రీకరించారంటూ వి ద్యార్థినులు ధర్నాకు దిగారు. దీంతో స్థానిక ఏసీపీ, సీఐ హాస్టల్‌కు చేరుకున్నారు. విద్యా ర్థినుల ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు చేస్తున్నారు. కాలేజీలో సెక్యూరిటీని ఏర్పాటు చేశారు.

**అర్ధరాత్రి వరకు ఆందోళన**

బాత్రూంలో ఉన్నప్పుడు వీడియోలు తీస్తున్నారని అమ్మాయిలు ఆరోపిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత... గురువారం తెల్లవారుజాము 2 గంటల వరకు విద్యార్థినులతో కలిసి విద్యార్థి సంఘాలు ఆందోళన చేశాయి. ఈ ఘటనపై తప్పకుండా

చర్యలు తీసుకుంటామని వారికి పోలీసులు హామీ ఇచ్చారు. దీంతో వారు తమ ఆందోళనను విరమించారు.

ఈ ఘటనపై విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. దీంతో మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థినుల బాత్రూం పక్కనే వంట గది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బాత్రూంల పక్కనే పనివాళ్ల గది ఉండటం అనుమానాలకు తావిస్తోందని పోలీసులు చెబుతున్నారు.

# బీఆర్ఎస్‌రాష్ట్ర ఖజానా ఖాళీ చేసింది

పదేండ్ల బీఆర్ఎస్‌పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. ఇవాళ జరిగే కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌జెండా ఎగరాలి.

ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్‌కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

# పరిమితులు లేకుండా రైతుభరోసా

- మొదటి పేజి తరువాయి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకుడు గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు. పథకం అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

**పరిమితి లేకుండా సాయంపై మంత్రుల ఏకాభిప్రాయం**

ఎకరాల పరిమితి లేకుండా పంటలు వేసే వారందరికీ రైతుభరోసా అందించాలనే అంశంపై సమావేశంలో మంత్రుల్లో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. యాసంగిలో 80 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అధికారులు తెలిపారు. వానాకాలంలో వేసిన 40 లక్షల ఎకరాల పత్తి ఇంకా ఉందని చెప్పారు. సాగుభూముల నిర్ధారణకు ఉపగ్రహ(శాటిలైట్) పరిజ్ఞానం వినియోగిస్తున్నామని, పత్తి పొలాలు సైతం సాగు ప్రాంతాలుగా కనిపిస్తాయని వివరించారు. వరి వేయనిచోట రైతులు పిల్లిపెసర, జనుము వంటివి వేస్తారని చెప్పారు. దానిపై భట్టి, మంత్రులు స్పందిస్తూ.. ఏ పంట ఉన్నా శాటిలైట్ సర్వే ప్రాతిపదికన మొత్తం 1.20 కోట్ల ఎకరాలకు పథకం వర్తింపజేయాలని సూచించారు. ఈ లెక్కన 68 లక్షల మంది రైతులు లబ్ధి పొందే వీలుందని అధికారులు చెప్పారు.

**నాలా భూములకు వద్దు**

నగరాలు, పట్టణాల్లో వేల ఎకరాలు వ్యవసాయేతర(నాలా) కేటగిరీకి మారినా పాస్‌బుక్‌లలో వ్యవసాయ భూముల కేటగిరీలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. దీంతో పాస్‌పుస్తకాల నుంచి నాలా భూములన్నింటినీ తొలగించాలని, పథకం నుంచి మినహాయించాలని ఉపసంఘం ఆదేశించింది. దీనిపై శుక్రవారం రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావులు జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించింది. శనివారం మండల రెవెన్యూ అధికారులు, మండల వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో ఇలాంటి భూములను గుర్తించి చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

**కేబినెట్‌దే తుది నిర్ణయం**

తమ సిఫారసులపై శనివారం జరిగే కేబినెట్ సమావేశం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. తమ సిఫారసులను శుక్రవారం ముఖ్యమంత్రికి అందజేస్తామని, కేబినెట్‌లో చర్చించి పథకం అమలుకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తారని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు.

**దరఖాస్తుల స్వీకరణ**

వాస్తవ అర్హుల సంఖ్యను తేల్చేందుకు వీలుగా దరఖాస్తులు స్వీకరించాలని మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయపడింది. ప్రతి మండలంలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో గ్రామసభలు నిర్వహించి, దరఖాస్తులు ఆహ్వానించాలని అభిప్రాయపడినట్టు తెలిసింది. పథకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపింది. సంక్రాంతి రోజున మండలానికో గ్రామంలో భారీఎత్తున చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ప్రతిపాదించింది.

**ఎకరానికి రూ.6 వేలు**

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఎకరానికి రూ.7,500 ఇస్తామని పేర్కొన్నా.. ఆర్థిక వనరుల అందుబాటును దృష్టిలో పెట్టుకుని ఎకరానికి రూ.6 వేల చొప్పున సాయం అందించాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. రూ.7,500 చొప్పున ఇవ్వాలని రైతులు కోరే అవకాశం ఉందని అధికారులు తెలపడంతో దీన్ని కేబినెట్‌కు నివేదిస్తామని.. అక్కడ తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రులు తెలిపారు. ఎకరానికి రూ.6 వేల చొప్పున ఇవ్వాలని ప్రతిపాదిస్తే మొత్తం 1.20 కోట్ల ఎకరాలకు రూ.7,200 కోట్లు.. రూ.7,500 చొప్పున చెల్లించాల్సి వస్తే రూ.9 వేల కోట్లు అవసరమని అధికారులు పేర్కొన్నారు.

# బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు.. ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

వైసీపీ నేత, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవ హారంపై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు బోరుగడ్డ అనిల్ కుమార్ పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా

రక్షణ కల్పించాలంటూ బోరుగడ్డ అనిల్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరగగా.. బోరుగడ్డకు నేరచరిత్ర ఉందని, రౌడీ షీట్ కూడా ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు.రెండు కేసుల్లో ఇప్పటికే అతడిపై చార్జిషీట్ దాఖలైందని చెప్పారు. దీంతో హైకోర్టు జడ్జి తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అంటూ నిందితుడి తరపు లాయర్ ను ప్రశ్నించారు. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని, ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జడ్జి వ్యాఖ్యానించారు. బోరుగడ్డ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు.

గత ప్రభుత్వ హయాంలో బోరుగడ్డ ఐదేళ్లపాటు అరాచకంగా ప్రవర్తించాడని పోలీసులు ఆరోపించారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన రాందాస్ అథవాలె అనుచరుడినని చెప్పుకుంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడన్నారు. మాజీ సీఎం జగన్ తో పాటు వైసీపీ నేతలతో అంటకాగుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ చీఫ్ చంద్రబాబు, ఇతర నేతలపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టాడని వివరించారు.

## అనకాపల్లి టూ ఆనందపురం నేషనల్ హైవేకు వెయ్యి కోట్లు

- మొదటి పేజి తరువాయి

జంక్షన్‌ను కలుపుతూ 6-లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి రూ. 963.93 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపింది కేంద్రం.12.66 కి.మీ విస్తరించి ఉన్న ఈ లేన్ సబ్బవరం గ్రామానికి తూర్పున మొదలై షీలానగర్ జంక్షన్‌లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ ఆఫీస్ దగ్గర ముగుస్తుంది.ఈ కారిడార్ వల్ల షీలానగర్-ఆనందపురం మధ్య ట్రాఫిక్ సమస్యలు తొలగి విశాఖపట్నం పోర్టుకు కనెక్టివిటీ పెరగనుంది. దీనివల్ల విశాఖపట్నం పోర్టు లాజిస్టికల్ ఎఫీషియన్సీ పెరుగుతుంది. అంతే కాకుండా ఈ కారిడార్ వల్ల విశాఖ నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు కూడా తీరుతాయని చెప్పచ్చు.ఇదిలా ఉండగా.. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం నేపథ్యంలో ఏపీలోని పలు కీలక ప్రాజెక్టులు వేగం పుంజుకున్నాయి. రహదారి నిర్మాణాలకు సంబంధించి ఇప్పటికే పలుచోట్ల విస్తరణ పనులకు కేంద్రం ఆమోదం లభించగా... అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కూడా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# ఫార్ములా ఈ కేసు.. వెయిట్ అండ్ సీ ఫార్ములా

- మొదటి పేజి తరువాయి

హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని, విచారణ చేయవచ్చునని గత నెల 31న విచారణ సందర్భంగా హైకోర్టు ఏసీబీకి తెలిపింది. కేసులో తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసును కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదించారు. అసలు అవినీతే జరగలేదన్నారు. కేసును 14 నెలలు ఆలస్యంగా ఫైల్ చేశారని, ఇది రాజకీయ కక్ష అంటూ పేర్కొన్నారు.ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కేసు దర్యాప్తు దశలో ఉందని, ఈ సమయంలో అడ్డుకోవడం సరికాదని అన్నారు. అవినీతి జరిగేందుకు ప్రాథమిక ఆధారాలనూ ప్రస్తావించారు. ఇరు పక్షాల వాదనలూ నమోదు చేసుకున్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ లో పెట్టింది. ఇదే సందర్భంగా తీర్పు వెల్లడించే వరకు కేటీఆర్ ను అరెస్టు చేయొద్దని సూచించింది. ఈ పరిణామాలు తమకు అనుకూలంగా మారుతాయని భావించే ఏ2గా ఉన్న అరవింద్ కుమార్, ఏ3గా ఉన్న బీఎల్ ఎన్ రెడ్డి ఈడీ విచారణకు వెళ్లలేదా..? అనే చర్చ మొదలైంది. ఎఫ్ఐఆర్ క్వాష్ చేస్తే తామపై కూడా కేసు ఉండదని వీళ్లిద్దరూ భావిస్తున్నారని తెలుస్తోంది.విచారణకు వెళ్లాల్సిన బీఎల్ఎన్ రెడ్డి ఈడీకి లేఖ పంపడం.. ఆ తర్వాత గంటల వ్యవధిలో అరవింద్ కుమార్ కూడా లేఖ రాయడం సంచలనంగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ నెల 7వ తేదీన ఈడీ విచారణకు కేటీఆర్ వెళ్లడం అనుమానమే అనే టాక్ వినిపిస్తోంది. ఏది ఏమైనా ఫార్ములా%-%ఈ కేసు నిందితులంతా హైకోర్టు తీర్పు మీదే ఆశలు పెట్టుకున్నారు. తమకు అనుకూలంగా రావాలని దేవుళ్లకు మొక్కుకుంటున్నారనే టాక్ ఉంది.

# 123 ఏళ్ల చరిత్రలో 2024లోనే ఇండియాలో తీవ్రమైన ఎండలు

- మొదటి పేజి తరువాయి

పెరిగినట్లు తెలిపింది వాతావరణ శాఖ.ప్రపంచవ్యాప్తంగా కూడా గత ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా నమోదయ్యిందని తెలిపింది వాతావరణ శాఖ. వాతావరణంలో వస్తున్న మార్పులే ఉష్ణోగ్రత పెరగటానికి కారణమని పేర్కొంది ఐఎండీ. ఈ కారణంగానే ఎన్నడూ లేని విధంగా 2024లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.ఇదిలా ఉండగా.. 2025 దేశంలోని చాలా ప్రాంతాలలో పగలు, రాత్రి ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. కొన్ని ప్రాంతాల్లో మాత్రం చలి అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. వాయువ్య భారత ప్రాంతాలైన రాజస్థాన్ , గుజరాత్, ఉత్తర మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో పగటిపూట సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యి చలి తీవ్రత పెరుగుతుందని తెలిపింది వాతావరణ శాఖ.

# మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రీబాయి పులే జయంతి

- మొదటి పేజి తరువాయి

ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభు త్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏటా జనవరి 3న సావిత్రీబాయి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతానికిపైగా మహిళా ఉపాధ్యాయులే ఉండడంతో.. వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సావిత్రీబాయి జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని, పలు కార్యక్రమాలు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలిచ్చారు.

**ఆమె పోరాటం స్ఫూర్తిదాయకం..**

లింగ వివక్ష, కుల అసమానతలపై సావిత్రీబాయి ఫులే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం(3న) సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకొని ఫులే దంపతుల సేవలను సీఎం స్మరించుకున్నారు. "మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రీబాయి తన జీవితాన్ని అర్పించారు. ఈ నేపథ్యంలో బహుజన చైతన్య స్ఫూర్తి సావిత్రీబాయి జయంతి రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. సావిత్రీబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది ఘనంగా జరుపుకోవాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రభుత్వం నిర్ణయం హర్షణీయమని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నిర్ణయం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ హర్షం వ్యక్తం చేశారు.

# రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా?

రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులు స్వీక రించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతు భరోసాకు నిబంధనలు పెట్టవద్దని ఆమె డిమాండ్ చేశారు. గురువారం తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

రైతు భరోసా కోసం రైతులకు షరతులు విధించడమేమిటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా? అని ప్రశ్నించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని గుర్తు చేశారు. ఇంకా ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారని నిలదీసింది.

రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా? లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతారా? అని మండిపడ్డారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారన్నారు. షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు.

**కమిటీల పేరుతో కాలయాపన: ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రైతు భరోసా ద

రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఇచ్చింది లేదన్నారు. రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా ఎవరు అడ్డుకుంటున్నారని నిలదీశారు. బడ్జెట్‌లో కేటాయింపులు చేసి కూడా ఇవ్వలేదన్నారు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి ఐదు నెలలు గడిచినా ఇప్పటి వరకు విధివిధానాలు ఖరారు చేయలేదని విమర్శించారు.

## భూ సమస్యలపై 1.8 లక్షల అర్జీలు వచ్చాయి : మంత్రి అనగాని

గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. రెవెన్యూ సదస్సులకు వస్తున్న వినతులే దీనికి ఉదాహరణ అని చెప్పారు. భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 1.8 లక్షల అర్జీలు వచ్చాయని తెలిపారు. 13 వేల ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారాలు చూపామని చెప్పారు. రెవెన్యూ సదస్సులకు ఇప్పటి వరకు 6 లక్షల మంది హాజరయ్యారని తెలిపారు. ఆర్వోఆర్ లో తప్పులపై లక్షకు పైగా ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు.

# అందుకే ఇంటర్‌తో ఆపేశాను

- మొదటి పేజి తరువాయి

కానీ పుస్తకాలను చదవడం మాత్రం ఆపలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. తాను చదువుకోలేకనో లేక మార్కులు తెచ్చుకోలేకనో చదువు ఆపలేదన్నారు. బాగా చదివేవాడినని.. కానీ తాను కోరుకున్న చదువు పుస్తకాల్లో లేదన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా స్కూల్‌కు వెళ్లకుండానే ఇంటివద్ద నేర్చుకున్నాడని పుస్తకాల్లో చదివినట్లు చెప్పారు. ఆయన ప్రేరణతో అదే బాటలో ముందుకు సాగానన్నారు.

తనకు తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందన్నారు. తాను ఎక్కడైనా కోటి రూపాయలు ఇచ్చేందుకు ఆలోచించను కానీ... పుస్తకం ఇవ్వాలంటే మాత్రం ఆలోచిస్తానన్నారు. ఎవరికైనా నా పుస్తకం ఇవ్వాలంటే సంపద మొత్తం ఇచ్చినట్లుగా ఉంటుందన్నారు. ఎవరైనా పుస్తకాలు అడిగితే కొనిస్తాను తప్ప తన వద్ద ఉన్న పుస్తకాలను మాత్రం ఇవ్వనని తెలిపారు. తనకు పుస్తక పఠనం అలవాటే లేకుంటే ఏమయ్యేవాడినో అన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ నీ సన్మానించిన టీ.జే.ఎస్ నాయకులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02, కొత్తగూడెం నియోజకవర్గం, విద్యానగర్ కాలనీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో టీ.జే.ఎస్ నాయకులు శివ ప్రసాద్, ఏలూరి రాజు నూతనంగా ఎన్నికైన యూత్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ నీ బోకె ఇచ్చి సన్మానించారు ఈ కార్యక్రమములో శివ ప్రసాద్, రాజు లు మాట్లాడుతూ కష్టానికి దక్కిన ఫలితం అత్యధిక మెజారిటీ తో గెలిచి నందుకు సంతోషంగా ఉంది, కార్తీక్ మొదటి నుండి కూడా కష్టపడి పనిచేసే మనస్తత్వం నాయకులకు,కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు, ఎవరికి ఏ కష్టం వచ్చిన ముందుడే వ్యక్తి కార్తీక్, యూత్ కి ఆదర్శంగా నిలుస్తాడు, యూత్ ఎన్నికలు జరిగే సమయంలో పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడి పనిచేశాడు, రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు అదిరోష్టించాలని కోరుతున్నామని తెలిపారు
ఈ కార్యక్రమంలో కుంచం వెంకటేష్,మతిన్,మరియు నాయకులు పాల్గొన్నారు

## అనాథ మృతదేహానికి యువ సేవ



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 02 : యువ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓ అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. విశాఖ రైల్వే స్టేషన్ రెండో నంబర్ గేట్ వద్ద ఓ వృద్ధుడు మృతి చెందగా ఆయనకు ఎవరూ లేరని, అనాథ అని జీఆర్పీ సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. దీంతో యువసేవ ఫౌండర్ పీలా హరి ప్రసాద్ చొరవ చూపించి అనాథ మృతదేహాన్ని జ్ఞానాపురం శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపించారు. 60 నుంచి 70ఏళ్ల వయస్సుండే ఆ పెద్దాయనకు మేమున్నామంటూ యువసేవ సంఘం సభ్యులు, జీఆర్పీ కానిస్టేబుల్, శ్మశాన వాటిక శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమార్, సిబ్బంది సత్యనారాయణ తదితరులు అఖరి స్నానం చేయించారు.

## ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్లు అమలు చేయాలి.

- జిసిసి హమాలీ కార్మికుల మెరుపు సమ్మె.
- సమ్మెను ప్రారంభించిన సిఐటియు పట్టణ ఇన్చార్జి నాయకులు గడ్డం స్వామి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,అక్టోబర్ 2024 లో జరిగిన జిసిసి సివిల్ సప్లై రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన సమ్మెను సిఐటియు పట్టణ ఇంచార్జ్ నాయకులు గడ్డం స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై మరియు జీ సి సి హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల విషయమై గత మూడు నెలల క్రితం 2024 అక్టోబర్ 3 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో సివిల్ సప్లై కమిషనర్ మరియు అధికారులు చర్చలు జరిపి పాత రేట్ల కంటే అదనంగా మూడు రూపాయలు దిగుమతి, ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని, పెంచిన రేట్లను 20 24 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియల్స్ తో కలిపి చెల్లిస్తామని సివిల్ సప్లై అధికారులు హామీ ఇచ్చారు. కానీ నేటికి ఒప్పందం అమలు కాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఒప్పందం జరిగి మూడు నెలలు కావస్తున్న నేటికీ పెరిగిన రేట్లకు సంబంధించిన జీవోను అధికారులు విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ఒప్పందాలు జరిగిన వెంటనే జీవో విడుదల చేసే వారని, కానీ ఒప్పందం జరిగి మూడు నెలల గడుస్తున్న జీవో విడుదల చేయకపోవడం సరైనది కాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం హమాలీల రేట్ల పెంపు జీవోను విడుదల చేసి 20 24 జనవరి నుండి ఏరియర్స్ కు బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ఎస్ అజయ్ కుమార్ ,ఆర్ రాములు, పాల్గొనగా గురువారం గురువారం సమ్మెలో జిసిసి హమాలీలు సుబ్రహ్మణ్యం, ప్రసాదు, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త కీర్తిశేషులు నీలం బాబురావు ఇటీవల అకాల మరణం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గురువారం గోపరాజు పల్లి గ్రామానికి వెళ్లి బాబురావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. మాజీ ఎంపీటీసీ నీలం లలితకు ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి చిల్లరి స్వామి. నలబోలు ధర్మేందర్ వలమల బిక్షపతి. నీలం నరేష్ నీలం సుమన్ కట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారుసి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 02 : పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాల వలన వివాహిత ఇంటి నుండి వెళ్లిపోయి కనిపించలేదు అని వచ్చిన పిర్యాదు మేరకు పెందుర్తి పోలీస్ వారు ఆమె కోసం విస్తృతంగా గాలించి,ఆచూకీ గుర్తించి, సదరు వివాహితను వారి కుటంబ సభ్యులుకు క్షేమంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ పెందుర్తి పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# నెహ్రూ కప్ లో భద్రాద్రి స్పోర్ట్స్, డార్క్ లెవెన్ జట్ల విజయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02, భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి స్మారక ప్రైజ్ మనీ నెహ్రు కప్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం నాడు జరిగిన పోటీలలో భద్రాద్రి స్పోర్ట్స్. భద్రాచలం. డార్క్ లేవన్ కొత్తగూడెం జట్లు విజయం సాధించాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 93 పరుగులు చేసి అంతా అవుట్ అయ్యారు. 94 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు 13 ఓవర్లలో 95 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ జట్టులోని రాకేష్ 33 పరుగులు, సురేష్ 14 పరుగులు సాధించారు. భద్రాద్రి స్పోర్ట్స్ జట్టులోని సాయి వరుణ్ మూడు ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ని ప్రముఖ వ్యాపారవేత్త
కే ఎన్ ఆర్ మార్ట్ అధినేత నాగరాజు అందించారు.
మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో కొత్తపేట జట్టుపై డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన డార్క్ లెవెన్ జట్టు 19 ఓవర్లలో 132 పరుగులు చేశారు. ఈ జట్టులోని గోపి 33 బంతుల్లో 48 పరుగులు, పవన్ 29 పరుగులు సాధించారు. 133 పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన కొత్తపేట జట్టు ఇప్పుడంటే కుదర లేదు 16 ఓవర్లలో 95 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. ఈ మ్యాచ్లో మూడు వికెట్లు తీసిన శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.కె అజీమ్ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పీ పోరిక బలరాం నాయక్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన తాండ్ర వెంకటేశ్వర్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక)జనవరి 02,నూతన సంవత్సర సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి వర్యులు మరియు ప్రస్తుత మహబూబాద్ ఎం.పీ. పోరిక బలరాం నాయక్ స్వగృహం లో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భద్రాచల ప్రాంతానికి గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీ ఉండేదని, ఆ కాలేజీ ద్వారా పేద బడుగు బలహీన గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులకు బాటలు వేసేదని, గత సమయంలో భద్రాచల ప్రాంతానికి చెందిన పాలిటెక్నికల్ కాలేజీ, విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ లకు వెళ్ళటం వలన, భద్రాచల ప్రాంతానికి గవర్నమెంట్ పాలిటెక్నికల్ విద్య దూరమైందని తెలియజేశారు ఎంపీ కి తెలిపారు.
ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులకు బడుగు బలహీన గిరిజన విద్యార్థులకు టెక్నికల్ విద్యని అందించే విధంగా, గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీ భద్రాచల ప్రాంతానికి మంజూరు ఇప్పించవలసిందిగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని మాజీ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తాండ్ర నరసింహారావు కోరారు.
ఈ విషయంపై స్పందిస్తూ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా భద్రాచల ప్రాంతానికి పాలిటెక్నికల్ కాలేజీ మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్ కు మొదటి ప్రాధానం ఇవ్వాలి.

### పని గంటలను మెరుగు పరచుకోవాలి.

### సింగరేణి ఉద్యోగులకు సీఎండీ ఎన్.బలరామ్ పిలుపు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,.సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని.. మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావం తో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యం లో గురువారం సింగరేణి భవన్ లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది లో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తి స్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఏ సోలార్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

వలిగొండ మండల నాయకులు .





సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి రెండు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గురువారం వలిగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్చాలను అందించి, శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డికి పూల మొక్కలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, కొండూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యులకు అప్పగించిన పెందుర్తి పోలీసులు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 02 : పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాల వలన వివాహిత ఇంటి నుండి వెళ్లిపోయి కనిపించలేదు అని వచ్చిన పిర్యాదు మేరకు పెందుర్తి పోలీస్ వారు ఆమె కోసం విస్తృతంగా గాలించి,ఆచూకీ గుర్తించి, సదరు వివాహితను వారి కుటంబ సభ్యులుకు క్షేమంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ పెందుర్తి పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## తెలంగాణ సీఎం. రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు .


మాజీ ఎంపీటీసీ తుర్కపల్లి పలుసం సతీష్గౌడ్.



సి కె. న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 2.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన.మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుసం సతీష్ గౌడ్. నూతన సంవత్సరం రోజున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలుసుకొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు.ఖ

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

వలిగొండ మండల నాయకులు..



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినరూ ఈ కార్యక్రమంలో మండల నాయకులు మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి వేములకొండ మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి. వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం.

# దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన ఏ బి. బర్ధన్.

- శ్రమజీవులు విముక్తికోసం నిరంతరం శ్రమించిన మహానేత.
- కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేసిన దిశాలీ బర్ధన్.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని.
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా బర్ధన్ 9వ వర్ధంతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,** దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం తున తుదిశ్వాస వరకు పోరాడిన మరపురాని మహానేత ఏబి.బర్ధన్ అని, అయన ఆశయాలకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ, ఏఐటియుసి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి. బర్ధన్ 9వ వర్ధంతిని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 ఏళ్ళ వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అటవీ హక్కుల చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం, సమాచార హక్కు చట్టం ఏబి. బర్ధన్ కృషి ఫలితమేనన్నారు. శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించాడని, నాగ్పూర్లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించాడని, నగర పార్టీ, విదర్భప్రాంత పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషిస్తూ రహస్య జీవితం గడిపాడన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం తనవంతు కృషి చేశాడన్నారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా ఢీల్లీ కేంద్రంగా పనిచేశారని, అసమయం లో విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో బలమైన ఏఐటియుసి యూనియన్ ను నిర్మించడంతో పాటు విద్యుత్ రంగ ట్రేడ్ యూనియన్లంటిని కలిపి జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటు చేశాడన్నారు. రక్షణ రంగంలో ఉన్న ట్రేడ్ యూనియన్లను ఐక్యం చేయడంలో ఆయన కృషి చేసి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ముందుకు నడిపాడన్నారు. 16 సంవత్సరాలపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేషసేవలందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేశారని, వామపక్ష నాయకులతో సుహృద్భావ సంబంధాలు, సైద్ధాంతిక, రాజకీయ చర్చలు సాగించారన్నారు. రిజర్వేషన్లు, కార్మిక సమస్యలపై అనేక రచనలు చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ విస్తరణ కోసం, శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించిన బర్ధన్ అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సారపాక లో ఘనంగా పోదేం వీరయ్య జన్మదిన వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం సారపాక ప్రధాన కూడలిలో బూర్గంపాడు మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసి మైనారిటీ అధ్యక్షులు మహిమద్ ఖాన్, జిల్లా నాయకులు చెల్లా వెంకట్ నారాయణ, గాంధీనగర్ కమిటీ అధ్యక్షులు తిరుపతి మోతే గ్రామ కాంగ్రెస్ నాయకులు సతీష్, రాంబాబు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు తరలివచ్చి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

## బీసీ ఆశ్రమ పాఠశాల లో వైద్య శిబిరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 02,** మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ ఆశ్రమ పాఠశాల టేకులపల్లి లో స్థానిక సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన పిల్లలకు చికిత్స అందించడం జరిగింది పిల్లలకు చలికాలంలో వచ్చే వ్యాధులు,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతులను పరిశుభ్రంగా కడుక్కునే విధానం పై అవగాహన కల్పించారు పిల్లలు హాస్టల్లో ఇచ్చే స్నాక్స్ ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని బహిరంగ ప్రదేశాల్లో అపరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసిన ఆహార పదార్థాలు కూల్ డ్రింక్స్ ఐస్ క్రీమ్స్ జంగ్ ఫుడ్ తీసుకోవద్దని సూచించారు అదేవిధంగా పిల్లలు ఆహార వ్యర్థాలను డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని వంటశాల భోజన శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈగల పెరుగుదలను అరికట్టవచ్చని అన్నారు వంటశాల భోజనశాలను పరిశీలించి వంట వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సిబ్బంది రేష్మ, సులోచన ,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి

-పినపాక తాసిల్దార్ తో ఎమ్మెల్యే పాయం



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గ జనవరి 2,** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, సిబ్బంది మర్యాదపూర్వకంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ ఎమ్మెల్యే పాయం కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తాసిల్దార్ కు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లులు ఆన్లైన్ విధానం, ఆన్లైన్ కానీ భూముల వివరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడడమే ప్రజాప్రతితులుగా అధికారులుగా మన లక్షమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, సూపర్డెంట్ రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్, బాలకృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ గారి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన మన ప్రధాని నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం కిసాన్ సన్మానిది ప్రతి రైతుకు 10,000 50 కేజీల డిఏపి కి. 1350 రూపాయలు ప్రతి రైతుకు ఫసల్ బీమా సౌకర్యం ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బ ల ఇంద్రారెడ్డి జిల్లా కిసాన్ మోత కార్యదర్శి బండారు సత్యనారాయణ ఎస్సీ బిజెపి మండల ఉపాధ్యక్షులు బూడిది నరసింహ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మధు భూత అధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి లోడ్ వెంకటయ్య విజయ్ యువమోర్చా నాయకులు లోని సాయి సూర్య తదితరులు పాల్గొన్నారు

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి.

- చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.
- బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి.
- జిల్లా ఎస్పి రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-%శ×% లో భాగంగా పోలీస్ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ -స్మైల్ %శ×% కి సంబందించిన వివిధ శాఖల అధికారుల తో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-%శ×% పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - %శ్రీ% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయ బడిన పిల్లలను, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హెూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారి పై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయం తో పక్కా ప్రణాళిక రుపొందించు కోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.

జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్న పిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పీ భద్రాచలం విక్రాంత్ కుమార్ సింగ్ ,ఆపరేషన్ స్మైల్ పోలీస్ నోడల్ ఆఫీసర్ డిఎస్పి అబ్దుల్ రెహమాన్, డి.ఎస్.పి. డిపిఆర్బి మల్లయ్య స్వామి గౌడ్ , డి ఎం, హెచ్ ఓ భాస్కర్ నాయక్, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనినా, సి డబ్ల్యూ సి సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షర్ఫుద్దీన్, నాగరాజు, యేసుపాదం, శాస్త్రి, డీసీపీవో హరి కుమారి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్, ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సైలు రమాదేవి, రాకేష్, తిరుపతి, నాగబిక్షం, రామకృష్ణ, సూర్యం, డివిజన్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది,ఆపరేషన్ స్మైల్-%శ×% టీంలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

వలిగొండ మండల నాయకులు .



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి రెండు.**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గురువారం వలిగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్చాలను అందించి, శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డికి పూల మొక్కలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, కొండూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి యూనిట్ హెడ్ శైలేందర్ సింగును కలిసిన యువ కిశోరం, కాంగ్రెస్ నేతలు

- శాలువా కప్పి స్వీట్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన యువ నేత,....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి కర్మాగారంలో ఇటీవల నూతనంగా యూనిటీ హెడ్గా బాధ్యతలు స్వీకరించి నటువంటి శైలేందర్ సింగ్ హెచ్ ఆర్ జి యం శ్యామ్ కిరణ్ ను నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన గూగుల్ కిషోర్ శివరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్ నాగిరెడ్డి, కొత్త సంవత్సరం సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి స్వీట్లు అందజేసి శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సారపాక కాంగ్రెస్ నేత గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువకిశోరం చదువుకున్న వ్యక్తి రాబోయే రోజులు సారపాక గ్రామాన్ని అభివృద్ధి చేయటానికి నడుం బిగించిన యువకిశోరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు అధికారులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం చిరునవ్వుతో పలకరించే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న శివరాం కిషోర్ తోపాటు ఇంగువ రమేష్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరము ను నిర్వహించిన సింగరేణి సంస్థ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**

కొత్తగూడెం ఏరియా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణ గౌడ్ అభ్యర్థన మేరకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న సిబ్బందికి సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు ఆదేశాను సారం కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. సుజాత సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీస్ నందు గురువారం న ప్రత్యేక వైద్య సభ్యుల బృందం తో ఉదయం 9:00 గంటల నుండి ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ వైద్య శిబిరంలో దాదాపు 165 ఫారెస్ట్ సిబ్బందికి ఉచిత వైద్యాన్ని అందించారు అలాగే వారికి తగు ఆరోగ్యం సూచనలను, సలహాలను సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్లతో తెలియజేయడం అంతేకాకుండా ఫారెస్ట్ సిబ్బందికి తగిన మందులను ఇవ్వడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా సిఎఫ్ఓ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు అన్ని విషయాలలో అన్నివేళలా సానుకూలంగా స్పందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క ప్రత్యేక ఉచిత మెడికల్ శిబిరములో చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ భీమా నాయక్, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణ గౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. సుజాత, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి అడిషనల్ సీఎంఓ డాక్టర్ ఉష, మరియు వారి డాక్టర్స్ బృందం, జికేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. రమేష్ డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌర్య, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# శివ మారుతి అయ్యప్పస్వామి దేవాలయలో అయ్యప్ప భక్తులకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న ప్రసాదన్న వితరణ

**అధిక సంఖ్యలో హాజరైన అయ్యప్ప స్వాములు మరియు ప్రజాప్రతితులు**




**సి కె న్యూస్ షాద్ నగర్: జనవరి 2** :స్వామియే శరణమయ్యప్ప అంటూ షాద్ నగర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అయ్యప్పస్వామి భక్తులకు స్వయంగా అన్నదాన భిక్షను పెట్టారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలను చేయడంతో పాటు స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామిని వేడుకుంటూ అయ్యప్ప భక్తి గీతాలతో భజనలతో భక్తులు హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, నందీశ్వర్, ఆలయ పూజారులు తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎంతో కఠోరమైన నియమ నిబంధనలతో నిష్ఠలతో చేపట్టే అయ్యప్ప దీక్షతో సమాజానికి మంచి జరుగుతుందని అన్నారు. ప్రతి ఏడాది స్వాములకు అన్న ప్రసాదన్న కార్యక్రమం చేస్తున్నామని, ప్రతి ఏడాది అయ్యప్ప మాల ధరించడంతో సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తున్నాయని మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు కార్యకర్తలు



**సి కే న్యూస్ షాద్ నగర్ : జనవరి 2** :ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు దత్తాయ పల్లి బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కానుగుల రవి ఇముల్ నర్వ బిఆర్ఎస్ నాయకుడు పాట్ల వత్ మోహన్ నాయక్

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన...

**మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్ వాసు దేవారావ్**




**పెబ్బేరు జనవరి02 (సి కే న్యూస్)**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఎంవీఐ (మోటార్? వెహికిల్? ఇన్స్?పెక్టర్?) కార్యాలయంలో ఎంవీఐ వాసుదేవ రావు కార్యాలయానికి వచ్చిన వివిధ రకాల వినియోగదారులకు ట్రాఫిక్? రూల్స్?, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పెబ్బేరు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్? రూల్స్?,రోడ్డు ప్రమాదాల నివారణపై సైన్స్? ప్రదర్శన నిర్వహించగా విద్యార్థులు తమదైన శైలిలో ప్రదర్శనలు చేసి వాటిని ఆంగ్లంలో క్షుణ్ణంగా వివరించి అక్కడికి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్టీఏ కార్యాలయ సిబ్బంది వెంకటేష్?,నరేష్?,ఉమా రాణి,ఆదర్శ పాఠశాల పీడీ కమలాకర్?, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గం నియామకం



**సి.కే న్యూస్ షాద్ నగర్: జనవరి 2** :రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దండు రాహుల్ గుప్త మరియు ప్రధాన కార్యదర్శిగా దోమ నరసింహ కోశాధికారిగా నీలా రవీందర్ నియామకం ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరావది లక్ష్మీనారాయణ గుప్తా కు మరియు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ గందే సురేష్ గారికి ఒక ప్రకటనలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

# రాష్ట్ర జిల్లా స్థాయి విజేతలను ఘనంగా సన్మానించిన జర్నలిస్ట్ "ఎస్ బి" బాలు

**పోరాటానికి నిదర్శనం అక్షిత విజయం.**

**అమ్మాయిలు మరింత విజయాలు సాధించాలి.**

**ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్, విద్యార్థి సంఘం నాయకులు**

**విజేతలకు సహకారం ఉంటుంది:జర్నలిస్ట్(ఎస్ బి)బాలు వెల్లడి.**

**సి కే న్యూస్ షాద్ నగర్ :జనవరి 2:**గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్-2024 టోర్నమెంట్ ఉపయోగపడిందని ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం,పీడీ ఆనంద్ బాబు,జర్నలిస్ట్(ఎస్ బి)బాలు అన్నారు.సీఎం కప్-2024 టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 31న హనుమకొండ జేజే స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్ విభాగంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అమ్మాయి బి.అక్షిత(1500)మీటర్ల రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచిన సందర్భంగా గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం,పీడీ ఆనంద్ బాబు అధ్యక్షతన రాష్ట్ర,జిల్లా స్థాయి విజేతలుగా నిలిచిన అమ్మాయిలు బి.అక్షిత,వర్షిత లను జర్నలిస్ట్(ఎస్ బి)బాలు ,ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,పీడీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులలో,యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడిందని అన్నారు.అనంతరం జర్నలిస్ట్(ఎస్ బి)బాలు మాట్లాడు తూ...నేటి యువత చదువుతో పాటు మీకు నచ్చిన క్రీడలలో రాణించాలని సూచించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే అమ్మాయిలలో చాలా ప్రతిభ ఉంటుందని,అలాంటి వారిని గుర్తించి, కాస్త సహకారం అందిస్తే ఎలాంటి వాటిలోనైనా విజయం సాధిస్తారని అన్నారు.పోరాటానికి నిదర్శనం అక్షిత,వర్షిత లాంటి అమ్మాయిల గెలుపే నిదర్శనం అని కొనియాడారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆకాష్ నాయక్ అమ్మాయిలు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఇలాంటి అమ్మాయిలకు మా వంతు సహకారం,సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయ బృందం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఆకాష్ నాయక్, ప్రకాష్, రాహుల్ బృందం,పాల్గొన్నారు...






# జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రత్నకుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాద పూర్వకంగా ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలియజేసిన దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ .

# సీఎం కప్ -2024 రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు.

**అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ 2024 క్రీడా పోటీలలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు సత్తా చాటారు. సీఎం కప్ 2024 లో భాగంగా జవహర్లాల్ నెహ్రూ క్రీడా ప్రాంగణం హన్మకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు 86 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. మొత్తం అథ్లెటిక్ విభాగం లో స్వర్ణ పథకాలు 12, వెండి పథకాలు 05 మరియు కాంస్య పథకాలు 11 సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాకు



పేరు తెచ్చిన అథ్లెటిక్ క్రీడాకారులను, క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి ని,అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్ మరియు మహిళలలో ఆర్చరీ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందించారు.

# జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసిన కొత్వాల



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ( సాయి కౌశిక్ ),జనవరి 02,**నూతన సంవత్సరం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కొత్వాల తోపాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి. యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆర్ రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ సావిత్రి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు వి వాసు, కే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి ఆశ...ఆకాంక్ష నెరవేరాలి



- **నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలి**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
- **క్యాంపు కార్యాలయంలో నూతన సందడి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రతి ఒక్కరి ఆశ.... ఆకాంక్ష నెరవేరాలని, అందరీ జీవితాల్లో నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని దేవుణ్ణి కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సందడి నెలకొంది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సహా ఇతర జిల్లా ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులు, వివిధ హెరీదాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, రాజకీయ, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మంత్రిని కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు మీడియా సంస్థలు, సంఘాలు, వ్యాపార సంస్థలకు చెందిన డైరీలను, క్యాలండర్ లను పొంగులేటి ఆవిష్కరించారు.



# మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



**సి కె న్యూస్ షాద్ నగర్: జనవరి2 :** ప్రతి నూతన సంవత్సరంలో కొత్త కోరికలు కొత్త ఆశలతో కొత్త ఆశయాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటారు. అలాగే ఈ నూతన సంవత్సరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరపున, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలందరి తరపున మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావును, తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను నూతన సంవత్సరం సందర్భంగా కలుసుకొని పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితలు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ ప్రజలందరికీ కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ఈ నూతన సంవత్సరంలో అందరి ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని, తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా

- మహిళకు దక్కిన అరుదైన గౌరవం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..!



**సి కే న్యూస్ షాద్ నగర్ :జనవరి 2**

జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అరుదైన గౌరవం దక్కుతుందన్నారు భారతదేశ మహిళ మొట్టమొదటి ఉపాధ్యాయురాలని ఆమెకు విద్యతోనే ఆ కళ సాధ్యమైందని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తుందన్నారు ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులో రవాణా సౌకర్యం కల్పిస్తూ వారిని అన్ని రంగాల్లో రాణించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు జనవరి మూడో తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు..

# కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ కు అభినందన**



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం :** కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కృషి అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా మంత్రి పొంగులేటిని ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. తొలుత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకుడు చీకటి కార్తీక్ కి సూచించారు.

## బర్ధన్ సేవలు అమోఘం...



**శ్రీకాళహస్తి, జనవరి 2 సి.కే న్యూస్** ఏబీ బర్ధన్ సిపిఐకి చేసిన సేవలు అమోఘమని ఆ పార్టీ నాయకులు కొనియాడారు. గురువారం సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి ఏబీ బర్ధన్ 9వ వర్ధంతి కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. పార్టీకే కాకుండా దేశానికి కూడా ఆయన ఎన్నో సేవలు అందించారని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీసి సమస్యల పరిష్కారంలో అనేక విజయాలు సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శివ కుమార్ తదితరులు కూడా పాల్గొన్నారు...

## హిందూ ధర్మ పరిరక్షణకు తరలి రండి...

**హైందవ శంఖారావం ర్యాలీ ...**






**శ్రీకాళహస్తి, జనవరి 2 సి.కే న్యూస్** హైందవ జాతి, ధర్మ పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అన్నారు. ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం సభ సందర్భంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణంలో ర్యాలీ జరిగింది. పట్టణంలోని బేరివారి మండపం వద్ద నుంచి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో హిందూ దేవాలయాలకు తీవ్ర నష్టం జరిగిందని, ఆస్తులను, రథాలను ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు, హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. 5 తేదీ విజయవాడలో జరిగే బహిరంగ సభకు రావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, ఏబీవీపీ నాయకులు సుబ్రమణ్య రెడ్డి, గోపాల్, వెంకటరమణ, రమేష్ బాబు, నాగరాజు, పుల్లయ్య నాయుడు, ధర్మయ్య, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి బాటలో క్లస్టర్ ఇంచార్జ్ జంగా వినాయక రావు...



**చిలకలూరిపేట :జనవరి 2 సి.కే న్యూస్**పట్టణం వైయస్సార్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త చాట్ల ప్రసాదరావు గత కొద్ది రోజులు క్రితం మరణించడం జరిగింది...

ఆ వార్త తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి చేరుకొని చాట్ల ప్రసాదరావు గారి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబానికి పెద్ద మరణిస్తే ఆ కుటుంబం ఎంతో దుఃఖంతో ఎంతో కడువేదనతో ఉంటుందో నాకు తెలుసు...

మీరు ధైర్యంగా గుండె నిబ్బరంగా ఉండాలి మీకు ఎల్లప్పుడూ ఉంటాయి అని ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఏ సహాయం కావాలన్నా ఒక తోడబుట్టిన వాడిలా నన్ను అడగండి అని ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ జంగా వినాయక రావు గారు టిడిపి కౌన్సిలర్ జంగా సుజాత గారు....

టిడిపి నాయకులు రంగా గారు మధుగారు వెంకట్రావు గారు వార్డు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ లో కొన్ని రోజుల నుంచి పేరుకుపోయిన చెత్త పారిశుధ్య లోపం స్పందించని శానిటేషన్ సిబ్బంది



**చిలకలూరిపేట: సి.కే న్యూస్** పట్టణంలో పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ లో కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయింది ఎవరు కూడా పట్టించుకోవట్లేదని షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంత నిర్లక్ష్యంగా మున్సిపల్ అధికారులు ఉండకూడదని కనీసం రెండు రోజులకోసారైనా క్లీన్ చేయాలని కానీ కొన్ని రోజులుగా కూడా చెత్తను తీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దయచేసి తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి అక్కడ చెత్తని తీసివేసి ఇబ్బందులు లేకుండా చేయాలని షాపు యజమానులు కోరుకుంటున్నారు.

## సాయినాధుని ప్రత్యేక పూజలు



**కలిదిండి, జనవరి 2 సి.కే న్యూస్** ఓం సాయి.. శ్రీ సాయి.. జయ.. జయ.. సాయి అంటూ నామస్వరం తో ఆలయం భక్తి పారవశ్యంతో మోరుమోగింది. కలిదిండి మండలం ఎస్ఆర్పి అగ్రహారం గ్రామంలో కొలువైయున్న బాబా మందిరములో గురువారం భక్తులు విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు బాబాకు పాలాభిషేకం, వివిధ రకాల పండ్ల రసాలకు అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రాంగణంలో దాతల ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీవారి ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళం

**అదనపు ఈవోకు చెక్కును అందజేసిన కుప్పాల గిరిధర్ కుమార్.**



**తిరుమల, సి.కే న్యూస్** :తిరుమల శ్రీవారి ప్రాణదాన ట్రస్టుకు రూపాయలు .10 లక్షలను టీటీడీ మాజీ చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి కుప్పాల గిరిధర్ కుమార్ విరాళంగా అందజేశారు. గురువారం తిరుమల క్యాంప్ కార్యాలయంలో టిటిడి అదనపు ఈఓ సి.హెచ్. వెంకయ్య చౌదరిని కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి చెక్కును అందజేశారు. శ్రీవారి ప్రాణదాన ట్రస్ట్ ద్వారా టీటీడీ ఎందరికో విశిష్ట సేవలందిస్తోందని గిరిధర్ పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయంలో తగిన భక్తుల రద్దీ...







**శ్రీకాళహస్తి, జనవరి 2 సీ కే న్యూస్** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ తగ్గింది. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కొంతమేరకు రద్దీ ఏర్పడింది. గురువారం సాధారణ రద్దీ ఏర్పడింది. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను క్యూ లైన్లో వెళ్లి నేరుగా దర్శించుకున్నారు. రద్దీ లేకపోవడంతో స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకుని అరగంటకు తిరిగి వెళ్లారు. గురువారం సందర్భంగా ఆలయం లోని దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు జరిగాయి. పలు సుగంధ ద్రవ్యాలతో స్వామి వారిని అభిషేకించి, ప్రత్యేకంగా అలంకారం చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ధనుర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ ఉత్సవం కూడా జరిగింది...

## మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 2:**మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.


మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు.

అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## కొత్త ఆశలతో స్వాగతం పలకండి...

క్యాలెండర్ మారిపోయింది... కొత్త క్యాలెండర్ వచ్చేసింది.. కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేశాం,,,. 2024కి వీడ్కోలు పలికి.. సరికొత్త ఆశలతో 2025ను ఆహ్వానించాము..గడిచిన క్షణాల నుంచి మంచిని తీసుకొని రాబోయే కాలం లో విజయాల వైపు నడిచేందుకు న్యూ ఇయర్ తీర్మానాల్లో భాగంగా వారి డైరీలో ప్రణాళికలు రాసుకుంటున్నారు.ఇప్పటి వరకు చేయాలనుకున్నవి చేయలేకపోవడానికి కారణాలను పరిశీలించుకొని ఇకపై వచ్చే రోజుల్లో అన్ని సక్రమంగా చేసుకునేలా తమ కు తాము సూచనలు చేసుకుంటున్నారు. కొందరు రోజూ ఉదయం వాకింగ్ చేయడం, ఇంకొందరు జిమ్‌కు వెళ్లడం, మరికొందరు పుస్తకాలు చదవడం, కొత్త భాషలు నేర్చుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కొత్త ఏడాది.. కొత్తగా స్టార్ట్ చేయాలి. అలవాట్లు, అభిరుచుల విషయంలోనూ కొన్ని రిజల్యూషన్స్ తీసుకోవాలి. అప్పుడే మన జీవితం కూడా కొత్తగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ కొన్ని విషయాల్లో నియమాలు పెట్టుకోవాలి. లేదంటే కొత్త అనుకుంటూనే పాత రోతలోనే మిగిలిపోతాం. అందుకే మీలోని చెడును వదిలిపెట్టేయాలనే నియమం పెట్టుకోండి. రాబోయే ఏడాది దాన్ని సాధించడం కోసం కష్టపడాలి. వాటిని ఏదో రెండు మూడు రోజులు కాకుండా.. మీ మాటే శాసనంగా నిరంతరం ఫాలో అయితే మీకు మంచిది. మీ న్యూ ఇయర్ రిజల్యూషన్స్ మీ వ్యక్తిగత వృద్ధి కోసమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా చూసుకోండి.మీ ప్రియమైనవారితో మీ సంబంధాలను పెంచుకోండి. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. మీకు విలువ ఇస్తున్నారు కదా అని వారిని లైట్ తీసుకోకండి. మీ కుటుంబం, స్నేహితులు లేదా సహోద్యోగులు కావచ్చు. వారితో మంచి రిలేషన్ ఏర్పరచుకోవడానికి సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టడానికి ప్రయత్నించండి. ఇది మీ బంధాన్ని బలోపేతం చేస్తుంది. మీ మానసిక శ్రేయస్సుకు సానుకూలంగా దోహదం చేస్తుంది.కొత్త విషయాలను అన్వేషించడానికి, ప్రయత్నించడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ట్రై చేయండి. ఇది జీవితానికి గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం కోసం తలుపులను తెరిచి ఉంచండి. కొత్త అభిరుచిని కనుగొనండి. కొత్త విషయాలు తెలుసుకోండి. దానికోసం రీసెర్చ్ చేయండి. ఇది మీకు సబ్జెక్ట్ పెరిగేలా చేస్తుంది. అప్పుడు మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది.ఈ ఆధునిక జీవితంలో పర్యావరణంపై ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ప్రయత్నం చిన్నదైనా పర్యావరణంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అలాగే మీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను మంచి కోసం ఉపయోగించండి. ఆన్‌లైన్‌లో ఉన్నవన్నీ నిజం కాదని గుర్తుంచుకోండి. అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలి. మంచి కంటెంట్‌ను మాత్రమే షేర్ చేయండి. వీలైతే సోషల్ మీడియా తక్కువగా వాడండి.జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యమే మీ ప్రాధాన్యతగా ఉండాలి. వచ్చే ఏడాది సమతుల్యమైన, మరింత అనుకూలమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రయత్నించండి. వ్యాయామం కోసం ఓ అరగంట కేటాయించండి. మీ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. ఇది మీ శరీరంలో శ్వాస నియంత్రణ, జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది. అలాగే ఆర్థికంగా నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇందుకోసం ఖర్చులను తగ్గించుకోండి. కష్టపడి పని చేయాలి, లక్ష్యాల కోసం నిజాయితీగా ప్రయత్నించాలి. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా పొదుపు, ఖర్చు గురించి తెలియజేయండి. కొన్ని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సంపద పెరుగుతుందనుకునే విషయాల్లో పెట్టుబడులు పెట్టండి.మరో ముఖ్యమైన విషయం కొత్త ఏడాది అంటే పార్టీలు మాత్రమే కాదు. మత్తులో ఊగిపోవడం అంతకన్నా కాదు. రాబోయే ఏడాది జీవితం ఎంత అందంగా ఉండాలని మీరు కోరుకున్నా? మీ చుట్టూ ఉన్న పరిస్థితులు అందుకు దోహదపడాలి. చుట్టూ చీకట్లు అలముకుని ఉంటే మీరొక్కరే వెలుగులో బతకడం అసాధ్యం. కనుక సమాజాన్ని పట్టిపీడుస్తున్న అంధకారాన్ని పారద్రోలడం కూడా మన లక్ష్యాల్లో ఓ భాగంగా ఉండాలి. ఈ ఏడాదిలోనైనా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తామంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతుండటం విశేషం.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40–50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

08 CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
శుక్రవారం | తెలంగాణ
3 జనవరి 2025
cknews@gmail.com



Follow:
@cknews

## గ్లామ్ బాంబ్ విసిరిన పూల కియారా



# అనసూయ.. చీరలో హంసలాంటి అందం..



తెలుగు టెలివిజన్ ప్రపంచంలో తనదైన శైలితో ప్రేక్షకులను ఆకర్షించిన అనసూయ భరద్వాజ్, తన గ్లామర్‌తో పాటు సాంప్రదాయ లుక్స్‌లోనూ అందాన్ని హైలెట్ చేస్తూ నిత్యం ట్రెండ్ సెట్ చేస్తుంది. తాజాగా షేర్ చేసిన శారీ ఫోటోస్ లో ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింతగా ఎలివేట్ చేశాయి. పట్టు చీరలో పింక్ బ్లౌజ్, వెండి నెక్లెస్, సంప్రదాయ ఆభరణాలతో ఆమె మరింత అందంగా మెరిసింది. అనసూయ ధరించిన శారీలోని ప్రతీ ఎలిమెంట్ ఆమె వ్యక్తిత్వాన్ని హైలైట్ చేసింది. ఆమె హెయిర్‌స్టైల్‌తో పాటు మేకప్ సింపుల్‌గా ఉండటం వల్ల లుక్ మరింత క్లాసీగా కనిపించింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ డిజైన్ వినూత్నంగా ఉండటం విశేషం. ఈ ఫోటోలకు అనసూయ ఇచ్చిన క్యాప్షన్ "హంస అందం" అంటూ తన అభిమానులను విశేషంగా ఆకర్షించింది. అనసూయ కెరీర్ గురించి మాట్లాడితే, టెలివిజన్ షోస్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు సంపాదించింది. పుష్పలో దక్షాయణి పాత్రతోనే కాకుండా అనేక చిత్రాల్లో ఆమె చేసిన క్యారెక్టర్స్ ఆడియన్స్‌ను మెప్పించాయి. ప్రస్తుతానికి అనసూయ పలు క్రేజీ ప్రాజెక్టులలో భాగస్వామ్యమై ఉంది. ముఖ్యంగా పుష్ప 2లో ఆమె కనిపించింది కొన్ని సీన్స్ లోనే అయినప్పటికీ ఎంతగానో ఆకట్టుకుంది. ఇలాంటి రోల్స్ లో కూడా అనసూయకి పోటీ ఎవరు రారేమో అని చెప్పవచ్చు. ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు అనసూయ ఫ్యాషన్ సెన్స్‌ను కొనియాడుతూ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ ట్రెండ్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండటం ఆమె ప్రత్యేకత. ఆమె తన ఫోటోషూట్‌ల ద్వారా యువతకు ఫ్యాషన్ స్ఫూర్తిగా నిలుస్తూ, మరింత ప్రశంసలు అందుకుంటోంది. ఇక ప్రస్తుతం కూడా అనసూయ పలు భిన్నమైన సినిమాలతో బిజీగా మారింది. అలాగే తమిళ్ హిందీ భాషల్లో కూడా ఆమె అవకాశాలు వస్తున్నట్లు టాక్.

## హెబ్బా పటేల్ చీరలోకి జారిపోయింది



# సమంత ఇంకా దూరం దూరం..!



సౌత్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరైన సమంత ఇప్పుడు ఆ సౌత్ ఇండస్ట్రీకి దూరమై పూర్తిగా బాలీవుడ్ లోనే సినిమాలు చేయాలని భావిస్తుందని తెలుస్తుంది. తెలుగు, తమిళ్ లో స్టార్ డం కొనసాగించిన సమంత ఇక మీదట తన కెరీర్ అంతా కూడా బాలీవుడ్ లోనే అని అనేస్తుందట. సౌత్ లో ఇక సినిమాలు చేయడం కష్టమే అని అన్నట్టు చెబుతుంది. దీనికి కారణం సౌత్ లో చేస్తే సినిమాలు చేయాలి లేదంటే లేదు. కానీ బాలీవుడ్ లో అయితే సినిమాలే కాదు వెబ్ సీరీస్ లతో కూడా అలరించే ఛాన్స్ ఉంటుంది. సమంత చేసిన రెండు బాలీవుడ్ సీరీస్ లు కూడా గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. రాజ్ అండ్ డీకేతో చేతులు కలిపి సమంత చేసిన మొదటి వెబ్ సీరీస్ ఫ్యామిలీ మ్యాన్ 2 సూపర్ సక్సెస్ కాగా కొద్దిపాటి గ్యాప్ తర్వాత సమంత చేసిన సిటాడెల్ హనీ బన్నీ కూడా సూపర్ హిట్ అయ్యింది. బాలీవుడ్లో సక్సెస్ అంటే అది సినిమాల వల్లే కాదు వెబ్ సీరీస్ లతో కూడా పొందే ఛాన్స్ ఉందని కనిపెట్టిన సమంత ఇక మీదట అక్కడే వరుస వెబ్ సీరీస్ లను చేయాలని ఫిక్స్ అయ్యింది. ఈ క్రమంలో తెలుగు నుంచి ఆఫర్లు వచ్చినా కూడా చేయడానికి ఆమె సుముఖంగా లేదని తెలుస్తుంది. సమంత ని ఆమె సౌత్ ఫ్యాన్స్ ఎంతో మిస్ అవుతున్నా కూడా తనకు నచ్చే కథ దొరికే వరకు ఇక్కడ సినిమాలు చేయడం కష్టమని తెలుస్తుంది. ఒకవేళ బాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లతో బిజీ అయితే మాత్రం తెలుగు, తమిళ పరిశ్రమల నుంచి ఆఫర్లు వచ్చినా కూడా చేయడం కష్టమవుతుంది. సమంత నిర్మాతగా మా ఇంటి బంగారం సినిమా అనౌన్స్ చేసింది. ఐతే అది ప్రకటించి ఏడాది పైన అవుతున్నా కూడా ఆ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. అందుకే సమంత సౌత్ సినిమాలకు దూరం దూరంగా బాలీవుడ్ కి దగ్గర దగ్గరగా ఉందనిపిస్తుంది. ఈమధ్య అమ్మడు ఎక్కువగా ముంబైలోనే స్పెండ్ చేస్తుంది. చూస్తుంటే అటు ఇటు తిరిగలేక పూర్తిగా ముంబై షిఫ్ట్ అయిపోయినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని చెప్పొచ్చు. ఐతే అలా చేస్తే మాత్రం సమంత సౌత్ ఫ్యాన్స్ చాలా హర్ట్ అవుతారు.